

డైట్ ఛార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి: ఎస్ఎఫ్ఐ

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలతో పాటు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డైట్ ఛార్జీలకు సంబంధించిన అంశంపై గతంలో మంత్రి హారిష్ రావు సబ్ కమిటీ పంపిన ప్రతిపాదనలు సీఎం కెసిఆర్ ఆమోదించాలని తెలిపారు.. ఈ ఛార్జీలు పెంపు అనేది ప్రస్తుతం పెరిగిన ధరలతో పోల్చినప్పుడు కేవలం కంటితుడుపు చర్య మాత్రమే. ఎస్ఎఫ్ఐ ప్రస్తుతం పెరిగిన ధరలతో డైట్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తోంది. అలాగే గత 8 నెలలుగా పెండింగ్ ఉన్న డైట్ బిల్లులు కూడా విడుదల చేయాలని కోరుతుందన్నారు. ఈ పెంచిన ఛార్జీలు కేవలం డైట్ మాత్రమే కానీ కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదు. కాస్మోటిక్ ఛార్జీలు ప్రస్తుతం నెలకు బాలురకు 62/-రూపాయలు, బాలికలకు 100/- ప్రి మెట్రిక్ హాస్టల్స్ లో ఇస్తున్నారు. ఇవి యే మాత్రం సరిపోవు. కళాశాల విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ లో పాకెట్ మనీ పేరుతో కొంత ఛార్జీలు ఇచ్చిన ప్రస్తుతం ఇవ్వడం లేదు. అందుకే కాస్మోటిక్ ఛార్జీలు బాలురకు నెలకు 500/- బాలికలకు 1000/- రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. . కళాశాల వసతి గృహాలు విద్యార్థులకు నెలకు 1500/- పాకెట్ మనీ ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్
1 సోమవారం 24 జూలై 2023



జలకళతో కృష్ణా నది

- నారాయణపూర్ నుండి జూరాలకు తగిన వరద
- పొంగి పొర్లుతున్న వాగులు వంకలు
- కోయిల్ సాగర్ దుందుభి లోకి వరద
- వరి సాగుపై చిగురిస్తున్న ఆశలు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నిన్నటి వరకు వేలవేలబోయిన కృష్ణానది నేడు పరవళ్ళు తొక్కుతుంది. ఇప్పటికే కోయిల్ సాగర్ కు వరద నీరు వచ్చి చేరింది. జూరాల నుండి ఎడమ కాలువ ద్వారా రామన్పాడుకు నీటిని వదిలారు. నాలుగు మండలాలను కలిపే దుందుభి నది లోకి వరదలు వచ్చి చేరుతున్నాయి. వాగులు నదులు పొంగి పొర్లడంతో ఖరీఫ్ లో వరి సాగుపై రైతన్న ఆశలు చిగురిస్తున్నాయి. నారాయణపూర్ నుండి వచ్చిన వరద జూరాలను తాకి మరో రెండు రోజుల్లో శ్రీశైలం కు చేరనున్నాయి. శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా నిర్మించిన ప్రాజెక్టుల కింద ఆయకట్టు ఇకనుండి సాగుకు నోచుకునే అవకాశాలు ఉన్నాయి. గత కొద్ది రోజులుగా కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు భీమ కృష్ణ నదుల్లోకి వరద వచ్చి చేరుతుంది. ఉమ్మడి జిల్లాలోని గ్రామ సమీపంలో కృష్ణ మండలం తంగిడి గ్రామ సమీపంలో సంఘమ ప్రదేశంలో నదులు వడివడిగా తరలివస్తు ఆదివారం సాయంకాలం వరకు సుమారు 40,000 క్యూసెక్కుల నీరు నదుల్లోకి చేరే అవకాశం ఉందని ప్రాజెక్ట్ నిపుణులు చెప్పారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న నారాయణపూర్ బ్యారేజీ నుండి లక్షలాది క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడంతో కృష్ణ పరవల్లు తొక్కుతూ బీమాకు చేరుకుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా నీరు చేరడంతో రిజర్వాయర్ జల కలను సంతరించుకోంది. అదేవిధంగా జిల్లాలో కృష్ణ బేసిన్ లో కురుస్తున్న వర్షాలతో నదిలోకి నీరు వచ్చి చేరుతుంది. జూరాల వెనకి ప్రాంతమైన పంచదేవుడు వద్ద నది నిండుగా ప్రవహిస్తోంది. వస్తున్న వరదలు ఆశాజనకంగా ఉండడంతో ఖరీఫ్ సాగుకు తాగునీటికి ఎలాంటి బెంగలేదని అధికారులు పేర్కొంటున్నారు. మధ్యతరహా ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ లో నీటిమట్టం పెరుగుతుండడంతో పొంగిపొర్లి సాగర్లోకి వరద వచ్చి చేరుతుంది. గత కొద్ది రోజుల నుండి వెనక్కి జలాలను పీలేరు పంప్ హౌస్ నుండి పంపింగ్ చేస్తుండడంతో నీటి నిలువలు పెరుగుతున్నాయి. హైదరాబాద్ రాయచూరు ప్రధాన రహదారిపై జన సందర్శన పెరిగింది. కృష్ణా నదికి ఉపనది అయిన దుందుభి సైతం వరదలతో జలకలను సంతరించుకుంది. శిరసా వాడ ఆవంచ నుండి మేద్పూరు ప్రధాన చెక్ డాం వరకు నీళ్ల వచ్చాయి. నది పొడవునా నిర్మించిన 8 చెక్ డ్యాములు నిండనున్నాయి. దీంతో అధికారులు అంచనాలు వేస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలు సలహాలు సూచనలు పాటించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు.

ఖరీఫ్ పై ఆశలు

కృష్ణ తుంగభద్ర భీమా నదుల నుండి నీరు వదిలితే ఖరీఫ్ పై ఆశలు పెరుగు తున్నాయి. ప్రధానంగా జూరాల ద్వారా లక్ష పదివేలు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. కోయిల్ సాగర్ భూత్పూర్ రిజర్వాయర్ పరిధిలో సైతం ఆ ఆయకట్టు సాగయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే సోనామసూరి బిపిటి కాకుండా నాలుగు నెలల సమయంలో సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సలహాలు ఇస్తున్నారు. అది సాధ్యం కాకపోతే మినుములు కందులు పెసర్లు దెబ్బలు వంటి చిరుధాన్యాలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో పాటు ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని వారు అంటున్నారు.

మణిపూర్ ఘటన దేశానికే అవమానం

- సీఎం బీరెన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలి
- నిరసన ర్యాలీలో మండల నాయకుల
- మణిపూర్లో శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించాలి.
- టీఎస్‌యూటీఎఫ్ ర్యాలీ , నిరసన

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం రావణ కాష్టం మాద్రి రగులుతూ.మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తూ అత్యాచారం చేయడం హేయమైన చర్య అని ఈ దుర్ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకటేష్, కె. రవికుమార్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో తెలంగాణ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కిష్టయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్‌జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి. భాస్కర్,రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు, సృజన జిల్లా కార్యదర్శులు అజయ్, హేమంత్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె. శివరాజ్, జిల్లా కమిటీ సభ్యులు జయంతి, అర్చన,రాజేశ్వరి,రాధ రాములు, శంకర్,ఎల్లప్ప, రవికుమార్,కతలయ్య, చంద్రయ్య, జవేద్,మరియు సభ్యులు శ్రీనివాసులు, రాధమ్మ,ఎండి.ఫరూక్, ఎండి సుల్తాన్,రవీంద్రప్ప, సీనియర్ నాయకులు కె. రామదాసు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ : మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం దగ్గర మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు వ్యతిరేకంగా నిరసన నిర్వహించారు.జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బోరు కృష్ణయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్ జంగాళ్ళ వెంకటయ్య,రామచంద్ర రెడ్డి,ర్యగారి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దస్తయ్య,నాగేష్,ఏపూరి నర్సింలు పాల్గొన్నారు.



ప్రభుత్వంతో చర్చలు విఫలం సమ్మె ఉధృతం





మహబూబ్ నగర్:గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం రాష్ట్ర మంత్రులతో జరిగిన చర్చలు విఫలం అయ్యాయని సమ్మెను ఉధృతం చేయాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించినట్లు రాష్ట్ర కన్వీనర్ పాలడుగుల సుధాకర్ అన్నారు. ఆదివారం భూత్పూర్ మండల కేంద్రం లో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరానికి గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జెఏసీ) కో కన్వీనర్ పాలడుగు సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు తో జేఏసీ నాయకత్వం శనివారం చర్చలు చేయడం జరిగిందని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగా సమ్మె విరమిస్తే ఒక్క జీతాలు పెంచే విషయం కాకుండా మిగితా డిమాండ్స్ చర్చించి పరిష్కరించుకుందాం అని ఎర్రబెల్లి దయాకరరావు అన్నారని వారు చెప్పారు. కానీ ప్రభుత్వంతో జేఏసీ చెసిన చర్చలు విఫలం కావడం వలన సమ్మెను కొనసాగిస్తూ ఉధృతం చేయాలని జేఏసీ నిర్ణమైందన్నారు. జులై 27 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి .వెంకటేష్ గౌడ్ భుత్పురు అధ్యక్ష కార్యదర్శి మైబు జి.నారాయణ నాగసాల మైసమ్మ, బండి చంద్రమ్మమీసాల వెంకటయ్యసంకలమద్ది నరసింహ పాల్గొన్నారు.

మద్దూరు : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 18 రోజులకు చేరింది అయినా ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య, డిమాండ్ చేశారు.మద్దూరు మండల కేంద్రంలో సమ్మెకు సంఘీభావంగా తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటప్ప, గ్రామ పంచాయతీ కార్మికులు అంజి, భీమప్ప, మోగులప్పపాల్గొన్నారు

చంద్రశేఖర్ ఆజాద్ 117వ జయంతి



నవతెలంగాణ- బాలానగర్

చంద్రశేఖర్ ఆజాద్ 117 వ జయంతి పురస్కరించు బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో ఆదివారం చంద్రశేఖర్ ఆజాద్ యువజన సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నేతలు పాల్గొని ఆజాద్ కీర్తిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జగన్ పటేల్ ఆవుల నరేందర్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ మల్లేష్ తోపాటు పలువురు ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు..

మొక్కల పంపిణీ



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు గ్రామ కమిటీ అధ్యక్షులు కురుమూర్తి గౌడ్ ఆదివారం గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఇంటింటికి రెండు కొబ్బరి చెట్లు జామ బొప్పాయి చింత చెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సరీల ద్వారా మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. పెంచిన మొక్కలను ప్రతి ఇంటికి ఇచ్చి హరితహారం లో భాగంగా చెట్లను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లూరి అంజయ్య కొత్త అంజిరెడ్డి కేశవులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి నార్లు ముమ్మరం

- రైతులు సాగు చేసిన విత్తనాలు మొలువు
- గత్యంతరం లేక వదిలివేయాలనుకున్న రైతన్నలు.
- జూలై వరకు ఎండలు మండే.
- జులై 15 నుండి వర్షాలు ప్రారంభమయ్యాయి.



నవ తెలంగాణ -బాలానగర్

జిల్లాలో గత వారం రోజులు నుండి బయటకు వెళ్లకుండా ఏకధాటిగా కేవలం తూర్పుర వర్షమే పడుతుంది. రైతులు సాగుచేసిన మొక్క జొన్నలు. కందులు .వేరుశనగ. పత్తి .తదితర పంటలు అధిక ధరలకు తెచ్చి రసాయన ఎరువులతో కలిపి భూమిలో సేద్యము చేయగా తుంపురి వర్షానికి మొలువు. కలుపు ఒకేసారి రావడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు.తుంబురు వర్షానికి రైతులు సాగుచేసిన విత్తనాలు కొన్ని పొలాలలో మొలకెత్తకపవడం. మరికొన్ని పొలాలలో విత్తనాలు మొలవకపోవడం తో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పెట్టు బడి పాయే చేసిన కష్టం పాయె చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. కేవలం బోరు బావుల కింద సాగు చేస్తున్న వరి మాత్రం నాట్లు నడుస్తున్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మనం ఏమి చేయలేమని వర్షాభావ పరిస్థితి అని ఆయన అన్నారు.

జిల్లా కేంద్రంలో సాయి చంద్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

- సాయి చంద్ పేరిట కళాకారుల కోసం భవనం
- దివంగత సాయిచంద్ సంస్మరణ సభలో మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ సాయిచంద్ లాంటి ఓ గొప్ప కళాకారున్ని కోల్పోయిందని, ఇది ఎంతో బాధా కరమైన సంఘటన అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం టిఎన్జీవో భవనంల సాయిచంద్ సంస్మరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాయి చంద్ భార్యకు కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవి ఇచ్చి ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని అన్నారు. సాయి జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహం ఏర్పాటుతోపాటు కళాకారుల కోసం సాయిచంద్ భవన్ నిర్మిస్తామని, అర్హులైన కళాకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సాయిచంద్ పాత్ర ఎంతో విలువైనదని అన్నారు. ఆయన కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచి భరోసా ఇచ్చారని అన్నారు. సాయిచంద్ లేడంటే ఇప్పటికీ నమ్మలేక పోతు న్నామని... యావత్ తెలంగాణ ఆయనను ఎప్పటికీ మర్చిపోదన్నారు. సీఎం కేసీఆర్ సభ ఉందంటే ముందు సాయిచంద్ పాట ఉండాల్సిందేనని... ఇప్పుడు సాయి పాట లేని సీఎం సభను ఊహిం చడం కష్టంగా మారిందన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న సాయిచంద్ ఎదుగుదలను చూడలేక దేవుడు ఈర్ష్యతో ఆయనను తీసుకుపోయడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై జై తెలంగాణ జై కేసీఆర్ జై సాయి చంద్ అని నినదించాలన్నారు. సాయి బి ఆర్ ఎస్ పార్టీ కోసం చివరి వరకు కష్టపడ్డాడని, పార్టీ కోసం తన గలాన్ని వినిపించాడని తెలిపారు. రాష్ట్ర క్షేమాన్ని ఆకాంక్షించే కళాకారులంతా బీఆర్ఎస్ కు అండగా నిలిచి సాయిచంద్ ఆశయాన్ని కొనసాగించాలని మంత్రి కోరారు. కళాకారులందరికీ రెండు పడకల గదుల ఇండ్లను ఇచ్చి అండగా నిలుస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, సాయి చంద్ తండ్రి వెంకట్ రాములు, ప్రముఖ న్యాయవాది బెక్కెం జనార్ధన్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు టంకర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎదిర నరసింహులు, గౌరవాధ్యక్షుడు బి రవిశంకర్, కవి వన్నాడ అంజన్న, జంబులయ్య కిరణ్, ఎర్ర నరసింహ, ఎర్ర బాలయ్య, మునిమోక్షం కేశవులు, పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ సమస్యలే..

- జిల్లాల్లో నాలుగు పాఠశాలల్లో వెయ్యికి పైగా విద్యార్థులు
- గదులు లేవు , ఉపాధ్యాయుల కొరత
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



మనం ప్రతి యేడాది ప్రవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికం కావడంతో అడ్మిషన్లు లేవనే బోర్డులు పెట్టడం సర్వసాధారణంగా చూస్తుంటాము. కానీ గద్వాల జిల్లాలో ఏకంగా నాలుగు పాఠశాలల్లో అడ్మిషన్లు లేవు అనే బోర్డులు పెట్టడం విద్యార్థుల తల్లిదండ్రులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.అంతే కాకుండా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, బట్టలు అందించడమే కాకుండా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యా బోధన చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మంది విద్యార్థులు దాటిన పాఠశాలలు 16 ఉండగా జోగులంబ గద్వాల జిల్లాల్లో నాలుగు పాఠశాలలు ఉండటం గమనార్హం.

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఉపాధ్యాయుల సంఖ్య లేకపోవడంతో విద్యార్థులను పాఠశాలల్లో చేర్చుకోవడం కష్టంగా మారిందని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తలలు పట్టు కుంటున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సరిపోయినట్లు తరగతిగదులు లేకపోవడంతో విద్యార్థులను ఎక్కడ కూర్చోబెట్టాలో తెలియని పరిస్థితి ఉంది.అదే విధంగా ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేరని దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడం కష్టంగా మారుతుందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చుకోకపోతే చివరకు ఎక్కడో ఒక చోట పనులకు పంపించాల్సి వస్తుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. వేలకు వేలు ఖర్చుచేసి ప్రవేటు పాఠశాలలకు పంపించడం చేతకాదని ప్రభుత్వం స్పందించి అదనపు గదులతో పాటు ఉపాధ్యాయులను నియమించి పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



విద్యకు దూరం కావాల్సిందేనా

అక్షరాస్యతలో అత్యంత వెనకబడిన ప్రాంతం ఏదైనా ఉందంటే అది కేవలం జోగులంబ గద్వాల జిల్లా అని అందరూ చెబుతారు. గతంలో ఈప్రాంతంలో ఎక్కడ చూసినా పంట పొలాల వెంట, హోటళ్లల్లో పనిచేస్తు కనిపించేవారు. కానీ నేడు ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను చదివించుకోవాలనే నిశ్చయానికి వచ్చారు.కానీ పాఠశాలల్లో అడ్మిషన్లు లేవు అనే బోర్డులు కనిపిస్తుంటే విద్యార్థుల తల్లిదండ్రులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై నెలగడిచిపోతుంది. పాఠ్యంశాలు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థులకు ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు.

అదనపు గదులు, ఉపాధ్యాయుల కొరత..?

పాఠశాలల్లో అదనపు గదుల కొరత, ఉపాధ్యాయుల కొరత పట్టి పీడిస్తుంది. కొన్ని పాఠశాలల్లో ఉన్న గదులు కూడా చిన్నగా ఉండటంతో విద్యార్థులకు కూర్చోవడానికి పలు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న గదుల్లోనే కొంతమంది విద్యార్థులు బెంచీలపై కూర్చుంటుండగా మరికొంత మంది విద్యార్థులు నేల మీద కూర్చోని పాఠాలు వినాల్సిన దుస్థితి నెలకొంది.



పాఠశాల పేరు	విద్యార్థుల సంఖ్య	ప్రస్తుతమున్న ఉపాధ్యాయులు	కావాల్సిన ఉపాధ్యాయులు
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పాఠశాల గద్వాల	1,522	28	15
	1,133	18	13
ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గద్వాల	1,120	19	12
ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధరూర్	1,113	25	10
మొత్తం	4,900	90	50

అదనపు గదులు, ఉపాధ్యాయుల కొరత ఉంది



ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. విద్యార్థులకు అనుగుణంగా అదనపు గదులు, ఉపాధ్యాయుల కొరత ఉంది. మా దగ్గర విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం వల్ల కార్పోరేట్ పాఠశాలల్లో 10తరగతి విద్యార్థులకు రాని రిజల్టు మాదగ్గర వచ్చింది. 10జీపీఏ ముగ్గురు విద్యార్థులకు వచ్చింది. నాణ్యమైన బోజనం, పుస్తకాలు, బట్టలు ఉచితంగా ఇస్తున్నాం. అదనపు గదల నిర్మాణం చేపట్టడంతో పాటు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ఇప్పటికే కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాం. మాదగ్గర చదివిన గట్టు మడలానికి చెందిన వీరేష్‌కు నీట్ ఫలితాల్లో 604 మార్కులు సాధించి టాప్ 5 మెడికల్ కళాశాలల్లో సీటు సాధించారు.

విష్ణు, ప్రధానోపాధ్యాయుడు, బాలుర ఉన్నత పాఠశాల గద్వాల

సమస్యలు పరిష్కరించకపోతే అత్యవసర సేవలు బంద్

నవ తెలంగాణ -వనపర్తి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే అత్యవసర సేవలు బంద్ చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జీపీ కార్మికుల సమ్మె ఆదివారానికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గత 18 రోజుల నుంచి సమ్మె నిర్వహిస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకుండా చోద్యం చూస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామచంద్రయ్య, హనుమంతు నాయక్, శ్రీను, సతీష్, పెంటయ్య, కృష్ణయ్య,



నారమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

క్లూస్ టీం ఎస్ఐకి ప్రశంసా పత్రం



నవ తెలంగాణ -వనపర్తి

జిల్లాలో నమోదవుతున్న కేసుల పరిష్కారంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విస్తృతం చేసిన సందర్భంగా జిల్లా క్లూస్ టీం ఎస్ఐ రవిసాగర్‌కు రాష్ట్ర డీజీపీ అంజనికుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లాలో పలు పోలీస్ స్టేషనులకు సంబంధించిన కేసులు చేదించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని క్లూస్ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రవిసాగర్ అందించడంలో కృషి చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో అంజనికుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న రవిసాగర్‌ను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, అడిషనల్ ఎస్పీ షాకిరిస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి అభినందించారు.

దేశానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి.సాగర్

నవ తెలంగాణ -వనపర్తి

భారతదేశానికి ప్రత్యామ్నాయ రాజకీయం కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు టి.సాగర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దాటి లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రానికి ముందు నుంచి దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన చెప్పారు. కమ్యూనిస్టుల చరిత్ర అంతా వర్గ పోరాటాల ద్వారానే సాగిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ 1920 అక్టోబర్ 17న ఏడుగురితో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని తెలిపారు. కంభం వస్తుంది అప్పట్లోనే ఆ కమిటీలు ఇద్దరు మహిళలు ఒక మైనార్టీ వ్యక్తికి చోటు కనిపిస్తూ మహమ్మద్ షరీఫ్ సిద్దికి నాయకత్వం వహించారన్నారు. స్వాతంత్యానికి ముందు 200 ఏళ్ళుగా భారతదేశాన్ని బ్రిటీషియన్లు పాలించారని తెలిపారు. కాంగ్రెస్, గాంధీజీల నేతృత్వంలో సాగుతున్న స్వాతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టులు భాగస్వాములు అయ్యారన్నారు. అనంతర కాలంలో మహాత్మాగాంధీ స్వాతంత్ర పోరాటం ఉద్యమానికి నేతృత్వం వహిస్తూనే పలు సందర్భాల్లో ఉద్యమాన్ని అకస్మాత్తుగా నిలువరించే సందర్భాలు ఏర్పడ్డాయన్నారు. కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి 8రకాల అంశాలు తోడ్పాటు అందించాయని చెప్పారు. 1913లో గద్దర్ పార్టీ సాన్ ఫ్రాన్సిస్కోలో సోహన్ సింగ్ బాట్నా, ముజాహిర్లు బ్రిటీషియన్లకు వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టులుగా మారారన్నారు. టర్కీ దేశ రాజు ఖలీఫాకు మద్దతుగా కొందరు యువకులు వచ్చి దారి తప్పిపోయి సో వేట్ యూనియన్‌కు చేరుకున్నారన్నారు. వారంతా అక్కడి కమ్యూనిస్టు సిద్ధాంతలను ఆకలింపు చేసుకొని నిజమైన కమ్యూనిస్టులుగా తయారై వచ్చారన్నారు. విదేశాల్లో చదువుకోవడానికి వెళ్లిన నాయకులు ఒక స్రవంతిగా ఏర్పడ్డారన్నారు. ఇలా పలు స్రవంతుల ద్వారా కమ్యూనిస్టు నాయకులు తయారై భారతదేశానికి విముక్తి కల్పించాలని సదుద్దేశంతో బ్రిటీషియన్లపై తిరుగుబాటు చేశారన్నారు. అప్పట్లో కాంగ్రెస్ వ్యతిరేకులు కమ్యూనిస్టులపై బ్రిటిష్ ప్రభుత్వం ఎన్నో రకాల కుట్ర కేసులు పని జైలుకు పంపిందన్నారు. అలా కోర్టుల ద్వారానే నాయకులంతా కమ్యూనిజాన్ని విస్తృత ప్రచారం చేశారన్నారు. సామంతా భారతీయులమని ఇక్కడే పుట్టి పెరిగిన వాళ్ళం కాబట్టి, తమ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మాపై ఉందంటూ ధిక్కారస్వరాన్ని వినిపించి అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేశారన్నారు. 1920లోనే కార్మిక ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి కార్మిక నాయకులు ముందుకు వచ్చారన్నారు. అలాగే 1939లో తెలంగాణలో హైదరాబాద్ నైజాం సంస్థానంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందన్నారు. ఆంధ్ర మహాసభ ద్వారా రావినారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీ, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సర్వదేవభట్ల రామనాథం తదితరులు కమ్యూనిస్టులుగా మారి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేశారన్నారు. అప్పట్లో భూమి వికేంద్రీకరణ కోసం ఆ పోరాటం సాగిందన్నారు. రజాకార్ల చేతుల్లో 1500మంది రైతులు



చనిపోయారన్నారు. నైజాం సైన్యం భూగోరాలను అణచివేయడంలో కీలకపాత్ర వహించారని, అందులో భూస్వాములు భాగస్వాములై రాజాకారుల తోడ్పాటుతో దాదాపు 2500మందిని బలి తీసుకున్నారన్నారు. స్వాతంత్ర్య అనంతరం భూ పంపిణీకి నెహ్రూ ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో ఆ ఉద్యమం తీవ్రంగా కొనసాగిందన్నారు. మరోవైపు చైనా ప్రత్యేక తీర్మానంతో చైనా-ఇండియా యుద్ధం ముందుకు వచ్చిందని తెలిపారు. యుద్ధం జరగకుండా సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని కమ్యూనిస్టులు కొందరు వాదించారన్నారు. యుద్ధం వద్దన్న కమ్యూనిస్టులు అందరినీ జైళ్లలో పెట్టారన్నారు. స్థానికంగా ఉన్న కమ్యూనిస్టుల కమిటీలన్నీ రద్దుచేసి కొత్త కమిటీలను ఏర్పాటు చేశారన్నారు. కమిటీల పునరుద్ధరణ కోసం జైలు నుంచి వచ్చిన సుందరయ్య మాకినేని, బసవ పున్నయ్య తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదన్నారు. ప్రజా ఉద్యమానికి నేతృత్వం వహించిన సుందరయ్యను పార్టీ నుంచి నాలుగేళ్లు సస్పెండ్ చేస్తేనే కమిటీలన్నీ పునరుద్ధరిస్తామని ఆనాటి కమ్యూనిస్టు నాయకులు షరతు పెట్టారన్నారు. నిజాయితీ గల నాయకుని సస్పెండ్ చేయడం అంటే తప్పును సమర్థించినట్లు అవుతుందని 1964లో అఖిల భారత కిసాన్ మహాసభ నుంచి 32మంది నాయకులు బయటకు వచ్చి సుందరయ్య, బసవ పునయ్య నాయకత్వాన్ని బలపరచారన్నారు. ఇలా 1964లో కమ్యూనిస్టులు సీపీఐ(ఎం), సీపీఐలుగా పార్టీ చీలిపోయిందన్నారు. ఆనాటి నుంచి ఎమర్జెన్సీ వరకు కాంగ్రెస్‌కు సీపీఐ మద్దతిస్తూ వచ్చిందన్నారు. అనంతర కాలంలో 1936 ఏప్రిల్ 11న ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పాటు చేశారన్నారు. అదే సంవత్సరం ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా రచయితల సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు.

1939లో రెండవ ప్రపంచం యుద్ధం వచ్చిందని, ఈ సందర్భంగా ఆమె ప్రపంచ దేశాలు రెండు కుటుంబాలు ఏర్పడ్డాయన్నారు. ఒక కూటమిలో సో వేట్ యూనియన్‌తో కలిసి అమెరికా బ్రిటన్ దేశాలు మద్దతుగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా సోవియట్ యూనియన్‌తో ఒప్పందం ప్రకారం ఉద్యమ నాయకులపై కేసులు ఎత్తివేసి జైల్లో నుంచి విడుదల చేశారన్నారు. నిర్బంధం నుంచి బయటికి వచ్చిన కమ్యూనిస్టు నాయకులంతా ప్రజల్లోనే ఉంటూ సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ ప్రభుత్వం ఏర్పడిందని, ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలా వద్ద అన్న అంశంపై



కమ్యూనిస్టులు సుదీర్ఘ చర్చలు జరిపారన్నారు. సాయుధ తెలంగాణ పోరాటం 1951 వరకు కొనసాగిందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కమ్యూనిస్టులు భాగస్వామ్యం కాలేదన్నారు. 1957లో ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన కేరళ ప్రభుత్వాన్ని రెండేళ్ల కూడా అధికారంలో ఉండనివ్వలేదన్నారు. 1964లో 7వ మహాసభ తర్వాత సీపీఐ(ఎం) ఏర్పడి పార్టీ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. పార్టీ పటిష్టత కోసం నలుగురు సభ్యులు దేశాలు తిరుగుతున్న క్రమంలో సీనియర్ నాయకులు సూచన మేరకు ఆ కార్యక్రమాన్ని భారత దేశంలోనే అమలు చేశారన్నారు. దీంతో పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగి కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన కమ్యూనిస్టుల విధానాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్, బీజేపీలు తీవ్ర ప్రయత్నాలు చేశాయన్నారు. విప్లవానికి పరిస్థితులు పరిపక్వంగా ఉన్నాయన్న దశలో మితవాద వైఖరి ఉమ్మడి రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీకి తీరు నష్టం కలిగించాయన్నారు. 1990లో సోవిటీ యూనియన్ పోయాక 35దేశాల కమ్యూనిస్టు పార్టీలకు విశ్వాసం కల్పించేందుకు భారతదేశంలోని కలకత్తాలో సీపీఐ(ఎం) సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో కమ్యూనిజం ద్వారానే ప్రత్యామ్నాయ రాజకీయాలు ఏర్పడతాయని బలంగా చెప్పిందన్నారు. ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను నిలబెట్టిందన్నారు. ఇందుకనుగుణంగా నిర్ణయాత్మక పాత్ర లేనప్పుడు కేంద్రంలో అధికారం తీసుకునే ఛాన్స్ ఉన్న సీపీఐ(ఎం) తీసుకోలేదు అన్నారు. సీపీఐ(ఎం) నుంచి కేంద్రంలో 44 మధ్య ఎంపీలు కమ్యూనిస్టులు అంతా కలిపి 61మంది ఎంపీలు ఉన్నప్పుడు రాజీనామా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని అంచనా వేశాయన్నారు. కానీ అలా కాకుండా దొడ్డిదారిన ప్రభుత్వం కొనసాగిందన్నారు. 2009లో మూడవ ప్రత్యామ్నయం ఏర్పాటు చేసే దేశ ప్రజలు ఆదరించలేదన్నారు. మతోన్మాదం ఎదిరించడం కోసం స్వతంత్రంగా నిలబడి మాస్ లైన్‌ను సీపీఐ(ఎం) అమలు చేయాల్సిన తరుణమాసన్నమైంది అన్నారు. ప్రజా పోరాటాలతో పాటు పార్టీలోకి యువతను, మహిళలు చేర్చుకోవడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని సోషల్ మీడియాని ఉపయోగించుకోవాలని పార్టీ భావిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో కమ్యూనిస్టులుగా సీపీఐ(ఎం) బలపడడానికి పూర్తి కాలం కార్యకర్తలు నియమించుకోవాలని, శ్రీ ఓరియంటేషన్ క్లాసులు నిర్వహించుకోవాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, బాల్‌రెడ్డి, గోపి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఒక గ్రామం నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ

తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల పరిధిలో ఉన్న వల్లభంపల్లి గ్రామం 2019లో గెజిట్ విడుదల చేశారు. వనపర్తి జిల్లా గెజిట్ నెంబర్ (87/2019) ప్రకారం ప్రజలు, ప్రజాసంఘాల సలహాలు, సూచనలు తీసుకొని సరిహద్దులు ఇతర సమస్యలు పరిష్కరించి నాగర్‌కర్నూల్ మండలం నందు వల్లభంపల్లి గ్రామాన్ని కలిపారు. రేవల్లి మండల తహసీల్దార్‌కుపై అధికారుల ఆదేశాల మేరకు గ్రామానికి సంబంధించిన భూమి రికార్డులు, డాక్యుమెంట్లు నాగర్‌కర్నూల్ మండలం తహసిల్దార్‌కు అప్పగించారు.

వాల్మీకి విగ్రహాలను ఏర్పాట్లు చేయాలి



నవ తెలంగాణ -వనపర్తి

వనపర్తి పాత మున్సిపాలిటీ పరిధిలో వాల్మీకి మహర్షి విగ్రహాల ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం విన్నవించారు. జిల్లా కేంద్రంలోని రామాలయం గుడిలో, కేటీఆర్ ఏనుగుల బొంద పార్కులో, పాలిటెక్నిక్ కళాశాల ఎదుట, వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి నాలుగైదు రోజుల్లో మాట్లాడి స్థలం ఎంపిక చేద్దామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు డి.నారాయణ, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, దేవర్ల నరసింహ, వెంకటేష్ నాయుడు, ఎద్దుల రవి నాయుడు, రాజు, విష్ణు నాయుడు, శివ నాయుడు, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయిజ మున్సిపాలిటీ అధికారులకు విన్నపం

నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణానికి ప్రధాన రహదారిపై నూతనంగా బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్న క్రమంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన గత నాలుగు రోజుల క్రిందట మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి పోవడంతో పట్టణ ప్రజలు మంచినీటి సమస్యతో అల్లాడిపోతున్నారు. తాగడానికి కూడా నీళ్ల లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని వార్డులో అయితే బోర్లు కూడా లేవు బోర్లు లేని వార్డులలో మున్సిపాలిటీ అధికారులు బోర్లు వేసి నీటి సమస్య తీర్చాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు ముఖ్యంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పూర్తి అయ్యేదాకా మున్సిపాలిటీలో ప్రతివార్డుకి రోజుకి రెండు ట్యాంకర్లు తాగునీరు అందించాలని ఐజ పట్టణ ప్రజల తరపున కోరుచున్నాను.

-సాంబశివుడు, జోగులాంబ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ -వనపర్తి

మణిపూర్‌లోని కాంగ్‌పోక్పీ జిల్లాలో కుకీ తెగకు చెందిన ఇద్దరు ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగింపుకు బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దాటి లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నుండి వివేకానంద చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి



ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు వెలుగులో కొచ్చాయనీ, ఈ ఘటనలో ఆ మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి ఆ మహిళల కుటుంబ సభ్యులను హత్యలు చేసినట్లుగా కూడా వార్తలొస్తున్నాయన్నారు. ఈ దుర్మార్గమైన ఘటన తీవ్ర నిరసన, ఆగ్రహం వెల్లువెత్తకుండా ఆ గుంపులో ఒకరిని, సాయంత్రానికి మరో ముగ్గురిని అరెస్టు చేశారని ఇప్పటి దాకా నోరెత్తని ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులు తాము తీవ్రంగా బాధపడుతున్నామంటూ మొసలి కన్నీళ్ళు కారుస్తున్నారనీ ఆయన అన్నారు. నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సిగ్గు లేకుండా ఇలాగే ఉంటే. ఈ ఘటననుసు మోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించిందని, దేశంలో పరిస్థితి ఎంత దిగజారిందో అవగతమవుతుందన్నారు. ఆదివాసీ మహిళగా ఉన్న రాష్ట్రపతి మాత్రం ఏమి స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో ఎంతోమంది మహిళలు అత్యాచారాలకు, వేధింపులకు గురవుతూనే వున్నారని ఇల్లు, ఆస్తుల్ని కోల్పోయారని, దారుణమైన హింసను అనుభవిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణగా ఏ చట్టాలూ, న్యాయాలూ నిలబడడం లేదని, ప్రజలంతా తమ హక్కుల రక్షణ కోసం ముందుకు రాక



తప్పదన్నారు. కాంగ్‌పోక్సీలో మహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, జి.ఎస్.గోపి, మేకల ఆంజనేయులు, ఏ.లక్ష్మి, నాయకులు ఎం.రాజు, పరమేశ్వర చారి, ఎస్.రాజు, దేవేందర్, డి.కురుమయ్య, నాగిరెడ్డి, ఎం.కృష్ణయ్య, మహబూబ్బాషా, వెంకటేష్, రమేష్, సాయిలీల, కవిత, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వంతెన నిర్మాణం



నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు-వనపర్తి మధ్య గల మదనాపురం-నెలవిడి మధ్య ప్రవహిస్తున్న ఊకచెట్టు వాగుపై వంతెన నిర్మాణం కొనసాగుతున్నది. ఇట్టి వంతెనపై నిరంతరం ఆత్మకూర్, అమరచింత మండలాల ప్రజలు మదనపురం రైల్వే స్టేషన్ నుండి హైదరాబాద్, కర్నూలు, బెంగళూరుకు రాకపోకలు కొనసాగిస్తారు. అదే విధంగా కొత్తకోటకు చేరినట్లయితే నేషనల్ హైవే 47కు చేరితే అక్కడి నుంచి హైదరాబాద్, బెంగళూరు, కన్యాకుమారి వరకు వెళ్ళవచ్చు. జిల్లా కేంద్రం వనపర్తికి ఆత్మకూరుకి ప్రతిరోజు ప్రతి అర గంటకు ఒక బస్సు సౌకర్యం కలదు. ఉద్యోగస్తులు జిల్లా కేంద్రానికి వివిధ మండలాలకు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. ఇట్టి వంతెన నిర్మాణం దాదాపు రెండు వందల మీటర్లు కాగా దీనిలో 15 పిల్లర్లతో నిర్మిస్తున్నారు. ఇట్టి నిర్మాణానికి 25 జనవరి 2017న 9.25 కోట్ల రూపాయలతో అప్పటి రాష్ట్ర గ్రామీణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 2018లో కాంట్రాక్టర్ కొద్దిగా పనులు ప్రారంభించేటప్పటికీ కాంట్రాక్టర్ నీటి ఊట ఎక్కువ వస్తుండడంతో వదిలేసి వెళ్లాడు, దీంతో గత సంవత్సరం ఇదే ప్రాంతంలో ఒక చెట్టు వాగుపై నీటి ప్రవాహం ఎక్కువగా అయిన సందర్భంలో ఐదుగురు నీటిలో కొట్టుకొని పోయి ప్రాణాలు వదిలారు. ఆ సందర్భంలో ప్రతిపక్షాలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ధర్నా చేయడంతో అప్పటి జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ప్రస్తుతం టెండర్‌ను రద్దుచేసి కొత్త టెండర్ వేస్తామని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మృతులకు నాలుగు లక్షల రూపాయలు చెల్లించారు. ప్రస్తుతం కొనసాగుతున్న వంతెనలు 15 పిల్లలతో పూర్తిస్థాయిలో నిర్మాణం సాగుతున్నది. నిరంతరం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం వస్తున్న తుంపర్ల వర్షానికి నీరు పోయేందుకు తగు ఏర్పాట్లు కూడా చేసి నిర్మాణం కొనసాగిస్తున్నారు.

దరిచేరుతున్న నీరు.. చిగురిస్తున్న రైతులు ఆశలు

నవతెలంగాణ -ఆత్మకూర్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పేరుగాంచిన జూరాల ప్రాజెక్టు కొద్ది కొద్దిగా వర్షపు నీరు చేరడంతో రైతులు ఆశలు చిగురిస్తున్నాయి. జూరాల ప్రాజెక్టు నందు గత వారం రోజుల క్రితం ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడం వలన నీరు దరి చేరలేదు, అయితే గత రెండు మూడు రోజులుగా ముసురు వర్షానికి కొంతమేర వరద నీరు చేరడంతో ప్రస్తుత నీటి నిల్వ 6.242 టీఎంసీలుగా ఉన్నది .అయితే ఇందులో ఐదు ఫీట్ల వరకు పూడిక ఉండవచ్చని అంచనా, ప్రస్తుతం ఇన్ఫ్లో మాత్రం 42,000 ఉన్నది ,సాయంత్రానికి 38, 773 తగ్గుతూ ఉన్నది, కరెంటు ఉత్పత్తి కోసం 38,575 క్యుసెక్ ల నీటిని, అదేవిధంగా కాలువకు 820 క్యూసెక్కుల నీటిని వదలడం జరుగుతున్నది. ఈ కాలువ ద్వారా ఆత్మకూరు వనపర్తి కొల్లాపూర్ వరకు సాగునీరు అందిస్తుంది.సంవత్సరం జూరాల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం నిండి 67 గేట్ల లో 23 గేట్ల ద్వారా నేటినీ





కిందికి వదలండం జరిగింది. అయితే ప్రస్తుతం పూర్తి సామర్థ్యం కూడా ఇంకా నిండ లేదు, కావున కిందికి వదిలే పరిస్థితులు కనబడటం లేదు. కనీసం పంటలకు నీరు వచ్చేనా అని రైతులు ఆశిస్తున్నారు.

పదెకరాలు కౌలుకు తీసుకున్నా..

నేను జూరాల గ్రామ సమీపంలో 10ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరినాటు వేసుకున్నాను. పంట పూర్త య్యే వరకు నీరు వస్తే బాగుంటుం దని ఆశిస్తున్నాను.

-కురుమన్న, జూరాల



కళా నాటక రంగాలను బతికించుకోవాలి

పెబ్బేరు : ప్రస్తుత టెక్నికల్ యుగంలో కళను, కళాకారులను, నాటకరంగాన్ని బతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ అన్నారు. ఆదివారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్లో సరస్వతి కళా సమితి ఆధ్వర్యంలో 42 వసంతాల వార్షికోత్సవ వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె, పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రస్తుతం ఓటీటి, సినిమాలు, వివిధ రియాలిటీ షోస్‌లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, గతంలో నాటకరంగం, రంగ స్థలానికే అధిక ప్రాధాన్యత ఉండేదన్నారు. మహా మహా నటులు ఈ నాటక రంగం నుంచి వచ్చినవారే అని గుర్తు చేశారు. టీవీలు, రేడియోలు లేని కాలంలో నాటకాలు, డ్రామాల వల్లనే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేవారన్నారు. నాటకాల వల్ల మానసికోల్లాసం కలుగుతుందన్నారు. రోజు రోజుకు బలహీన పడుతున్న





నాటక రంగాన్ని బతికించుకోవాలని, కళా రంగంలో ఎందరో కళా పోషకులను, కళాకారులను రంగస్థలానికి ఉన్న ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి కళాకారులకు వారు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కళాకారులు వివిధ డ్రామా సన్నివేశాలు, క్లాసికల్ డ్యాన్స్‌లు చేశారు. మయసభ దుర్యోధన, బాలనాగమ్మ కథలోని మాయల పకారు వేషధారణ ఆహుతులను ఆకట్టుకుంది. అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రెస్వామి, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, సమితి గౌరవ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, అధ్యక్షుడు సర్వారెడ్డి, సభ్యులు బైరోజు చంద్రశేఖర్, ఉమామహేశ్, సితార వెంకటేశ్వర్లు, దయాకర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త విగ్రహాలను ఏర్పాటు చేయాలి

- విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తిదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం వనపర్తి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బ్రహ్మంగారి గుడి దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త రాష్ట్రం సిద్ధించడానికి కారుకులైన జయశంకర్ విగ్రహాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు సాధించాలని సూచించిన కొత్తపల్లి జయశంకర్ జ్ఞాపకార్థం ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా మంత్రి నిరంజన్ రెడ్డికి పలుమార్లు వినతి పత్రాలు అందించిన ప్రయోజనం లేదన్నారు. కాసోజు శ్రీకాంత్ ఆచారి ఆత్మబలిదానంతో తెలంగాణ ఏర్పడ్డది. కానీ శ్రీకాంత్ ఆచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ ఇస్తామని నేటి వరకు అమలు చేయలేదని విమర్శిం చారు. ఇప్పటికైనా ఆగస్టు 6న ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పుట్టిన రోజు సందర్భంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేంద్రమాచారి, రాష్ట్ర నాయకులు నాగరాజు ఆచారి, రాజు ఆచారి, కిరణ్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ- కందనూలు

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని, మణిపూర్ లో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ మణి పూర్ బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరపు చేయాలని వారన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ రామకృష్ణ, రాజేష్ ,రవి, తరుణ్, గోవర్ధన్, అభిలాష్, విశ్వాస్, అభినయ్, లక్ష్మణ్, అభిరామ్ పాల్గొన్నారు

కల్వకుర్తి : మణిపూర్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం మీదట కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేశారు. సభ్య సమాజం తలదించుకునే రీతిలో ఇద్దరు మహిళలని బట్టలు లేకుండా ఊరేగించి ఆ తర్వాత హత్యాచారం చేసి చంపిన దుండగులను బహిరంగంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో ఇంత అరాచకం జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోరు మెదడుపడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పండ్ల తోటల పెంపకాల కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023-24 సంవత్సరానికి పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో కరుణాశ్రీ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ఎస్సీ ఎస్టీ చిన్న సన్న కారు రైతులు 2.5 ఎకరాల లోపు ఉన్న పట్టదారులు అర్హులు. ఉపాధి జాబ్ కార్డు కలిగిన వారుబోరు బావి కలిగి ఎలక్ట్రిసిటీ ఉన్నవారు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు రైతు దరఖాస్తు పత్రం పట్ట పాసుబుక్కు జిరాక్సు బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్సు ఆధార్ కార్డు జీరాక్సు అలాగే ఉపాధి జాబ్ కార్డ్ జీరాక్స్ పాన్ కార్డు జీరాక్సు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గ్రామపంచాయతీ తీర్మానం తీసుకుని మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి లేద ఏఈఓ లేద ఏపిఓ లకు జులై 7లోపు మీ దరఖాస్తులను సమర్పించలని తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ఆగస్టు 7వ తేదీన హనుమకొండ పట్టణంలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ఆదివారం పట్టణ సమీపంలోని సిబిఎం కళాశాలలో ఆదివారం నిర్వహించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయి. జావెలిన్ త్రో, 100, 400 మీటర్ల ఈవెంట్లలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ పతాక విజేత నీరజ్ చోప్రాను ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు ముందుకు సాగాలని ఆయన కోరారు. రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు రాణించి నాగర్ కర్నూల్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ విజయకుమార్, స్వేరోస్ నాయకులు భీమయ్య, బాల్ జంగయ్య, మల్లేష్, ఫరీద్, పీడీలు ప్రసాద్, రమేష్, లాలమ్మ పాల్గొన్నారు.

నిరుపేదల ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- కల్వకుర్తి

మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి చెందిన పెరమాండ్ల నీలమ్మ అనే నిరుపేద మహిళ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు దార మెని గణేష్ ద్వారా బాధితు ర్యాలీ ఇంటి నిర్మాణానికి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధితులు ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందినటీచర్ తిరుపతయ్య మాతృ మూర్తి ఎరుకలివలిగి శంత్తమ్మ ఆదివారం అనారోగ్యం మరణించడం జరిగింది. తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంభానికి 10,000, రూ, ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మృతురాలు పార్తీక దేహం పై పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ తన వంతు ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన దేవరపాగ సత్యమ్మ, ఎర్ర మ షన్న కుటుంబాలను కూడా పరమాశించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ రవి కుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బాలస్వామి, యువనాయకులు జంగం పెద్దరాజు, మాజీ వార్డ్ మెంబర్ రాములు,శంకర్,సుదర్శన్, మరియు స్థానిక యువకులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగస్తుల నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఆదివారం శ్రీ దేవకి ఫంక్షన్ హాల్ నాగర్ కర్నూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ ఉద్యోగుల సంఘం సహా అధ్యక్షులు జి శ్రీనివాసరావు , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీహరి ఎన్నుకున్నారు. . జిల్లా పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా శ్రీ రేవత్ రెడ్డి. ప్రధాన కార్యదర్శిగా జింకల గణేష్. గౌరవాధ్యక్షులుగా జటమోన్ భాస్కర్. కోశాధికారిగా శ్రీధర్. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమూద్. మహిళా కార్యదర్శిగా రాధమ్మ. లలితమ్మ. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్‌గా ఎండి యూసుఫ్ శ్రీనివాసులు వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శ్రీ కోటేష్ ఎంపీడీవో నాగర్‌కర్నూల్ వ్యవహరించారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌కు నాలుగు గామపంచాయతీలుగా ఎంపిక

నవతెలంగాణ కందనూలు

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామపంచాయతీలుగా గన్యాగుల శ్రీపురం కుమ్మెర పుల్జాల ఎంపీ కావడం జరిగినది. గ్రామపంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షన్ కింద ఆదివారం సర్వే చేయడం జరుగుతున్నది ఇట్టి గ్రామపంచాయతీల యందు ఎస్ బి ఎం కంపోస్టు తయారు చేయుట మొదలైన అంశములు తనిఖీ చేయడం జరిగినది ప్రతి గ్రామపంచాయతీ నందు 15 ఇండ్లను సర్వే చేసి అట్టి రిపోర్ట్ ను స్టేట్ కు పంపడం జరిగింది ఇట్టి వాటిని పర్యవేక్షించుటకు ఎంపీడీవో కోటేశ్వర్ ,ఎంపీ ఓ లింగయ్య ,ఏపీఓ రాజేశ్వరి ,ఈసీ మధు, రాయ గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు మిగతా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు చేసుకోండి

నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు , అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 -24 విద్య సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకునేందుకు కామర్స్ లో రెండు తెలుగులో రెండు ఇంగ్లీషులో రెండు పొలిటికల్ సైన్స్ రెండు హిస్టరీ ఒకటి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఒకటి కంప్యూటర్ అండ్ అప్లికేషన్స్ రెండు పోస్టులు ఎక్కువగాను అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఈనెల 24 వరకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూల తేదీని అభ్యర్థులకు సమాచారం అందించడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి సంఘం ఆవిర్భావ

నవతెలంగాణ- కొల్లాపూర్

ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి సంఘం ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొన్న కొల్లాపూర్ నియోజక వర్గ టిపిసిసి సభ్యురాలు కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ ఉస్మానియా యూనివర్సిటీ యూత్ నాయకులు హరిలాల్ గారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ పాల్గొని భీం పులే స్టూడెంట్స్ పరివార్‌లి నూతన విద్యార్థి సంఘాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగిరిన విద్యార్థి లోకాన్ని నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ, సామాజిక, ఆర్థిక చైతన్యం నుంచి దూరం చేసి యూనివర్సిటీ వేదికగా అట్టడుగు వర్గాల వారిని విద్యకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక పక్క ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ, మరో పక్క పేదల పిల్లలు పెద్ద చదువులు చదవడానికి అవకాశం కల్పిస్తున్న యూనివర్సిటీల సమగ్రతను దెబ్బ తీయడం అనేది సాధించుకున్న తెలంగాణ ఆకాంక్షకు వ్యతిరేకం అని అన్నారు. ఈ విషయం కేసీఆర్‌కు తెలియనిది కాదు. ఇక వర్సిటీల హాస్టల్స్, మెస్‌లు అయితే కొత్త భవనాల నిర్మాణం జరగక, వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఐటివో ప్రకాష్ రాథోడ్ గారు, తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.వినయ్ కుమార్ గారు, సీనియర్ పాత్రికేయలు ఆత్మారి సంజీవ్ రాజ్ ,డాక్టర్ వరంగల్ రవి , యూత్ నాయకులు ఎ.ప్రవీన్, , ఎ.వినోద్, ఎన్. ధశరత్, వెంకట్ రామ్, శేకర్, పృథ్వి, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

అభివృద్ధికి నోచుకోని అచ్చంపేట...!

- హామీ లను విస్మరిస్తున్న పాలకులు.
- లెదర్ పార్క్ మూత
- మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం అసంపూర్తి
- పట్టించుకొని పాలకులు

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఎన్నికల సమయంలో పాలకులు హామీ ఇస్తున్నారు మరిచిపోతున్నారు. ఈ ప్రాంత ప్రజలకు పాలకులు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మారాయి. నియోజకవర్గంలో వ్యవసాయ కుటుంబాలు రోజువారి వ్యవసాయ కూలీ కుటుంబాలు అధికంగా నివాసం ఉంటున్నాయి భూమిలేని నిరుపేదలు ఉన్నారు. ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమయ్యారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో నియోజకవర్గ ప్రజల చైతన్యం చేయడానికి నవ తెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతంలో ఉపాధించే అనేక వనమూలికలు, ఔషధ మొక్కలు, కాగిత పరిశ్రమానికి ఉపయోగించే ఎదురు బొంగు విపరీతంగా దొరుకుతుంది. కాగిత పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు శాశ్వతంగా ఉపాధి దొరికే అవకాశం ఉంది. కానీ ఈ దిశగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఆలోచన చేయడం లేదు.

లెదర్ పార్క్ మూత : ఉపాధి కూలిపోయిన చర్మకారులు. నియోజకవర్గంలో మాదిగలు అధికంగా నివాసం ఉంటున్నారు. చెప్పుల తయారీ శిక్షణ తీసుకున్న వారు 500 పైగా చర్మకారులు ఉన్నారు. కులవృత్తి చెప్పులు కుట్టడం వృత్తిపై ఆధారపడిన వారికి ఉపాధిని కల్పించాలని లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బల్మూరు మండలం జింకుంట గ్రామ సమీపంలో చెప్పుల తయారీ కేంద్రం మినీ లేదర్ పార్క్ ఏర్పాటు చేశారు. లెదర్ పార్క్ ప్రారంభంలో ఈ ప్రాంతానికి చెందిన 500 మంది చర్మకారులు ఉపాధిని పొందారు పాలకుల నిర్లక్ష్యం కారణంగా చెప్పుల తయారీ కేంద్రం లెదర్ పార్క్ మూతపడింది. దీంతో చర్మకారులు ఉపాధిని కోల్పోయారు. కొందరు రోడ్డు పక్కన తెగిన చెప్పులకు మరమ్మత్తులు చేస్తూ.. దుర్భరమైన జీవనం గడుపుతున్నారు. పార్లమెంటు సభ్యులు, స్థానిక శాసనసభ్యులు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు అయినప్పటికీ ఆ జాతి మనగలకు ఉపాధికి అవకాశం కల్పించడంలో విఫలమయ్యారు.

విలీన గ్రామ పంచాయతీల పరిస్థితి ఏమిటి.

అచ్చంపేట ను మున్సిపాలిటీగా మారుస్తున్న క్రమంలో సమీపంలోని ఏడు గ్రామపంచాయతీలను మునిసిపాటిలో విలీనం చేశారు. ఈ గ్రామ పంచాయతీలకు ఇప్పటికీ సర్పంచి ఎన్నికలు జరగలేదు. సర్పంచ్లు లేకపోవడంతో గ్రామంలో అభివృద్ధి కుంటపడింది .పారిశుద్ధ్యం లోపిస్తుంది. సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మునిసిపాలిటీలో మా గ్రామాలను కలపొద్దు అంటూ గ్రామపంచాయతీలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిసిపాలిటీ శాఖ మంత్రి తారక రామారావు వీరిని రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో



హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు ఆ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీ కొనసాగుతున్నాయి.

మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం అసంపూర్తి

వాతావరణం అందించేందుకు ట్యాంక్ బండ్ ఏర్పాటు చేస్తామని ఆరేళ్ల క్రితం పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. నేటికీ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. దీంతో పట్టణ ప్రజలకు ఆహ్లాదం అందని ద్రాక్షగా మారింది.ఆహ్లాదం కరమైన వాతావరణం పిల్లలకు ఆడుకునేందుకు చక్కటి పార్కులు ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ అధికారుల ఆలసత్వం పాలకుల నిర్లక్ష్యం కారణంగా మినీ ట్యాంక్ బండ్ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి.



శంకుస్థాపనకే పరిమితమైన కేఎల్ఐ కాల్వ పొడయింపు.

కే ఎల్ ఐ కాలువ అచ్చంపేట మండలం పరిధిలోని పులిజాల గ్రామంలో ఆగిపోయింది.ఈ కాలువను పోడ గిస్తామని చంద్ర సాగర్ వరకు కాల్వను పొడిగించి కేఎల్ఐ నీటితో చంద్ర సాగర్ ను నింపుతాం , రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే గొప్పగా చెప్పారు. గత ఏడాది ఏప్రిల్ 6న శంకుస్థాపనకు శిలాఫలకం ఏర్పాటు చేశారు. ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ ఇంతవరకు కాలువ పనులు ప్రారంభించలేదు. రైతులు చంద్ర సాగర్ కు కె ఎల్ ఐ నీళ్ల వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారు.

స్మృతి వనం అభివృద్ధి శూన్యం.

ప్రతి ఏడాది దసరా ఉత్సవాలు నిర్వహించుకునేందుకు పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్ పక్కన స్మృతి వనం పేరుతో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు కోటి 50 లక్షలు తో అభివృద్ధి చేస్తామని 2021 ఏప్రిల్ 14న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి తారక రామారావు చేత శిలాఫలకం ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ఈ పనులు పురోగతి చెందలేదు.

అంబేద్కర్ విజ్ఞాన భవనం శంకుస్థాపనకే పరిమితం.

50 లక్షల రూపాయలతో పట్టణంలో అంబేద్కర్ విజ్ఞాన భవనం ఏర్పాటు చేస్తామని 2021 ,ఏప్రిల్ 14న శంకుస్థాపన శిలాఫలకం ఏర్పాటు చేశారు. ఈ పనులు కూడా నేటికీ ప్రారంభం కాలేదు.

ఇంటిగ్రేటెడ్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ అతి గతి లేదు.

పట్టణంలో జనాభా రోజు రోజుకు పెరుగుతున్నారు. పెరిగిన జనాలకు ప్రజా అవసరాల నిమిత్తం 45 లక్షల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ విజ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని 2021 ఏప్రిల్ 14వ తారీఖున స్థానిక ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఆవరణలో శిలాఫలకం ఏర్పాటు చేశారు. ఈ పనులు కూడా నేటికి ప్రారంభించలేదు.

రోడ్డు వెడల్పు పడవలు అడ్డుకున్నది ఎవరు..!

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎస్సీ కమ్యూనిటీ హాల్ వరకు లింగాల రోడ్డు వెడల్పు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ రోడ్డు వెడల్పులో కొందరి ఇండ్లు పోతాయని రోడ్డు వెడల్పు పనులను చేయకుండా నిలుపుదల చేశారు. భవిష్యత్తు తరాలకు ,పెరిగిన వాహనాలు ప్రజల సంఖ్యకు అనుకూలంగా విశాలమైన రోడ్లు ఉండాలి. కానీ రాజకీయ స్వార్థ కోసం రోడ్డు వెడల్పు పనులను చేయలేదు. ఇలా అనేక హామీలు ప్రజలకు ఇచ్చి ఎన్నికల సమయంలో ఓటు వేపించుకొని జనాన్ని మర్చిపోతున్నారు.

'జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి '



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలో గత 18 రోజులుగా నిర్వహిస్తున్నటువంటి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె శిబిరంలో గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా సీపీఐ(ఎం) నాయకులు శు భాకర్ హనుమంతు, శేఖర్ ,మల్లేష్ ,యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, స్వామి, మల్లేష్, మైబూస్ లక్ష్మయ్య,పర్వతాలు, కృష్ణయ్య ,శివ, సురేష్, ఎల్లయ్య, లక్ష్మయ్య ,రామచందర్, వెంకటయ్య ,పర్వతాలు ,చిట్టెమ్మ ఎల్లమ్మ, శంకరమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని సిఐటియు నాయకులు ఏం విజయ్ గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 18వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా తెలంగాణ కార్మికుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మందుల ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 18 రోజులుగా సమ్మె చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా ఆదివారం రోజు సమ్మె దగ్గరికి వచ్చి సీపీఐ(ఎం) గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వర్ , మండలనాయకులు యస్ హన్మంతు, నాయకులు యస్ తరుణ్, తిమ్మ స్వామి, బాల స్వామి, డిరాజు,కే బాలరాజు, పెంటయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు శ్రీనివాసులు, చంద్రయ్య, కృష్ణయ్య, బాలరాజు, మామియ్య, శ్రీకృష్ణ, లక్ష్మి, చెన్నమ్మ, ఈశ్వరయ్య, పెంటమ్మ ఎల్లమ్మ, సాలమ్మ, గౌరమ్మ, చిన్నమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని లేనిచో ప్రగతి భవనను ముట్టడిస్తామని సీపీఐ(ఎం) అచ్చంపేట మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో గత 18 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో సీపీఐ(ఎం) అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దతుగా కూర్చుని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల అచ్చంపేట మండల అధ్యక్షులు జి. వేమయ్య , కార్మికులు గంగయ్య, శ్రీను, మల్లేష్, వెంకటేష్ , పరమేష్, వెంకట్ రామ్, నాసరయ్య, జగన్, శంకర్, ప్రభాకర్, మహిళా కార్మికులు చంద్రమ్మ , ఈశ్వరమ్మ, లక్ష్మమ్మ, నిరంజనమ్మ, పద్మమ్మ , పార్వతమ్మ పాల్గొన్నారు.

బల్మూరు :గ్రామపంచాయతీ కార్మికులు తమ హక్కులు సాధించుకునే వరకు సమ్మె ద్వారా ఉద్యమం కొనసాగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో 18వ రోజు నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్ మమ్మద్ మహేందర్, బాబర్, ఆంజనేయులు, రజియా బేగం, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 18వ రోజులో భాగంగా సీపీఐ(ఎం) మద్దతుగా కూర్చున్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు రమేష్, వెంకటయ్య, సూర్యం బాలరాజు, సురేందర్, మల్లికార్జున్,కృష్ణయ్య,రమేష్, సూర్యం, పాల్గొన్నారు.

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా నాగర్ కర్నూల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే గీత మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు సరైన వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుందని విమర్శించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, నాయకులు పొదిల రామయ్య ,కృష్ణమ్మ ,భాగ్యమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, బాలస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య,శివ, బాలస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికుల విషయంలో సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆదివారం మద్దతు తెలిపారు. అంతకుముందు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు అంజనేయులు, సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు, జగన్, శ్రీనివాసులు, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వంగూర్ : మండల కేంద్రము లో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మౌలానా జనార్దన్ బాల నారాయణ, లక్ష్మయ్య, రేణుక పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు 18వ రోజుకు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బి రాములు , ప్రధాన కార్యదర్శి ఎన్ సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎం శేఖర్, సహాయ కార్యదర్శి ఎండి కాజా, కోశాధికారి ఏసు, శ్రీనివాసులు, మండల గ్రామపంచాయతీ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొల్లాపూర్ : మండల కేంద్రంలోని ఆర్డీఓ ఆఫీస్ ముందర జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మిక సమ్మెకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి శివ వర్మ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్ర





మంలో ఆవాస్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏ రామకృష్ణ ,కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు, సీఐటీయూ మండల నాయకులు ముంతాజ్ అలీ, గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్షుడు ఎం మల్లేష్, గ్రామపంచాయతీ మండల కార్యదర్శి జి కురుమయ్య ,గ్రామపంచాయతీ కార్మికులు సత్యం ,సాయిరాం,సహదేవుడు ,ఎల్లమ్మ బాల్‌రాజ్ ,చంద్రయ్య,సత్యం పాల్గొన్నారు.

పదర : గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పదర మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరం దగ్గరికి వచ్చి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్, నాయకులు హుస్సేన్, గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షులు కొయ్యల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు అంజమ్మ, రాజయ్య, సైదులు, అంజి, ఎల్లమ్మ, బాలయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని మండల సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు పెబ్బేటి శంకర్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 19 రోజులుగా సమ్మె చేరుకున్నది. ఆదివారం ఆయన జీపి కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇంద్రకంటి బాలస్వామి, కృష్ణారెడ్డి, శివ, ఆనంద్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చంద్రయ్య ఉపాధ్యక్షులు సిద్దయ్య గ్రామపంచాయతీ కార్మికులు బిచ్చన్న ,జి గణేష్, ఎస్ రాములు, కే రాములు ,జంబులు ,వి రాజు, ఏ మల్లేష్, మహేష్, గోవిందమ్మ ,ఎల్లమ్మ, చెన్నమ్మ రవి ,రవీందర్ కార్మికులుపాల్గొన్నారు.

ఊరుకొండ : ప్రతినిత్యం గ్రామీణ ప్రాంతాల్లో వెట్టి చాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఊరుకొండ మండల గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పరశురాములు డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ. కార్మిక సంఘాల ఐక్య వేదిక జేఏసి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిస్కారించాలని కోరుతూ ఊరుకొండ మండల కేంద్రంలో గత 18రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె సందర్భంగా ఊరుకొండ మండలంలో కొనసాగుతున్న సమ్మె శిబిరంలో పంచాయతీ కార్మికులు మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన చేశారు.కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 18వ రోజులో భాగంగా సీపీఐ(ఎం) మద్దతుగా కూర్చున్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు రమేష్, వెంకటయ్య, సూర్యం, బాలరాజు, సురేందర్, మల్లికార్జున్, కృష్ణయ్య,రమేష్,సూర్యం, పాల్గొన్నారు.

నిషేధిత నల్ల బెల్లం పట్టివేత

అచ్చంపేట రూరల్ : నిషేధిత నాటు సారా తయారీకి వినియోగించే 900 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల ఆలమును సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బాలరాజు ఆదివారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసనీయమైన సమాచారం మేరకు అచ్చంపేట మండల పరిధిలోని శివారుతాండ గ్రామంలో నీ ఒక ఇంటిలో దాచిపెట్టబడిన 900 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల ఆలమును రైడ్ చేసి సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ నిషేధిత నల్లబెల్లము, ఆలములను దీప్ల అనే వ్యక్తి దాచిపెట్టడం జరిగిందని, అతని కోసం వెతుకుతున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన నాటు సారా తయారీ చేసిన, అమ్మిన, వాటికి వినియోగించే నల్ల బెల్లం, ఆలములను విక్రయించిన, కలిగి ఉన్న చట్ట వ్యతిరేకమని, చట్టపరమైన శిక్షకు అర్హులవుతారని, ఎవరు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ రైడ్ లో మరొక ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ కుమార్, సిబ్బంది నవీన్, ఆసిఫ్ పాల్గొన్నారు అని తెలిపారు.

జెడ్పి చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

తెలకపల్లి : మండల కేంద్రానికి చేరుకున్న వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఆదివారం మండల ఎంపీటీసీలు ఏ. విజయలక్ష్మి, లక్ష్మమ్మలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జెడ్పి చైర్ పర్సన్ సునీత మండల కేంద్రానికి చేరుకోవడం ఎంతో అభినందించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

బాధితులను పలువురు పరామర్శ

కొల్లాపూర్‌రూరల్:కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పరా మర్శించిన...కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు.కొల్లాపూర్ మండలం కుడికిళ్ళ గ్రామానికి చెందిన గ్రామ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుర్రపు రవీందర్ బైక్ యాక్సిడెంట్‌లో కాళ్ళు విరిగి,ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు నేడు వారి నివాసానికి వెళ్లి గుర్రపు రవీందర్ గారిని పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సంకె వెంకట్ స్వామి,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంగినేని జగదీశ్వరుడు,కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్ ,కొల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరుశరామ్ నాయుడు,కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంతారావు,కుడికిళ్ళ గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు

కొల్లాపూర్ రూరల్ : సింగోటం గ్రామంలో పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సింగోటం గ్రామంలో పుట్ట లక్ష్మయ్య అనారోగ్యంతో 2 రోజుల క్రితం మరణించారు. ఆదివారం ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సంధర్భంగా ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు,టీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నీళ్ళు నిధులు నియామకాలకే కల్వకుంట్ల కుటుంబం పరిమితం

తిమ్మాజిపేట : నీళ్ళు నిధులు నియామకాలు కేవలం కల్వకుంట్ల కుటుంబం వరకే పరిమితం అయ్యాయని బీఎస్పీ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జీ అంతటి నాగన్న అన్నారు. మండలంలో ఆవంచ గ్రామంలో, బూతు కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ ఫామ్ హౌస్ కి నీళ్ల వచ్చాయని కాళేశ్వరం ప్రాజెక్టులతో రీ డిజైన్ పేరుతో నిధులు ప్రగతిభవనకు చేరాయని నియామకాలు కేసీఆర్ కుటుంబంలో నాలుగు పదవులు వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎ. పరుష రాములు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బర్ల రాజు బిఎస్పి గ్రామ సీనియర్ నాయకులు శరవందా రాములు తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుటుంబ సభ్యులను పరామార్శ

కొల్లాపూర్ రూరల్ : మొలచింతలపల్లి గ్రామంలో శ్రీపురం మహేష్ గారి కుటుంబాన్ని మాజీ మంత్రి జూపల్లి పరామర్శించారు. కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన శ్రీపురం మహేష్ రెండు రోజుల క్రితం మరణించారు. ఆదివారం జూపల్లి కృష్ణారావు, మొలచింతలపల్లి గ్రామానికి చేరుకుని శ్రీపురం మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మొలచింతల పల్లి గ్రామ సర్పంచ్ కొమ్ము రాజు,కొల్లాపూర్ మండల,మొలచింతలపల్లి నాయకులు జూపల్లి అనుచరులు ఉన్నారు.

సీజేఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని చిన్న కార్పాముల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు చిన్న కార్పాముల గ్రామాధ్యక్షులు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆదివారం చింతలపల్లి జయదీశ్వరరావు గెస్ట్ హౌస్ లో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు బాలఫీరు ,పెద్దకొత్తపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్ , ఆదిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు రామస్వామి ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
సోమవారం 24 జులై 2023

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



అయిజ : మండల కేంద్రంలోని ఆదివారం బీసీ, ఎస్సీ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ గురుకుల హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం వసతులను అందించేందుకు ప్రస్తుతం అందిస్తున్న డైట్ చార్జీలను పెంచుతూ ముఖ్యమంత్రి మరోసారి మానవీయకోణంలో నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వాలు విద్యార్థుల తల్లితండ్రుల ఓటు బ్యాంకును ఏండ్ల తరబడి పోగు చేసుకున్నారే గాని విద్యార్థులకు ఏనాడు నాణ్యమైన భోజనం, వసతి, డైట్ చార్జీల పెంపునకై ఆలోచించలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మెస్ చార్జీలను పెంచడం ఇది రెండవసారి అని, విద్యార్థులు అడక్కుండానే డైట్ చార్జీలు ఇస్తూ ప్రతి ఏటా సగటున ఒక విద్యార్థిమీద 1,25,000/- రూ ఖర్చు చేయడమే కాకుండా మెస్ చార్జీల పెంపు హర్షనీయమన్నారు. 3 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నెలకు అందిస్తున్న రూ. 950ల డైట్ చార్జీలు రూ. 1200లకు, 8 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం నెలకు అందిస్తున్న డైట్ చార్జీలు రూ.1100 నుంచి రూ.1400 లకు, 11వ తరగతి నుంచి పీజీ దాకా చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం నెలకు అందిస్తున్న డైట్ చార్జీలు రూ. 1500 నుంచి రూ.1875లకు పెంచారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఆపన్న హస్తమై,వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో రవి, రమేష్, శ్రీకాంత్, నరసింహులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు : ఉమ్మడి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి నాశనం చేశారని బీఆర్ఎస్వీ మండల నాయకుడు సంజీవ్ అన్నారు. స్వరాష్ట్రం సాధించిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గురుకులాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి అభ్యున్నతికై పాటుపడుతున్న గొప్ప మహానీయుడు ముఖ్యమంత్రి అన్నారు. నాణ్యమైన సన్న బియ్యంతో ఆరోగ్యానికి భరోసాను కలిగిస్తున్నారని అన్నారు అన్ని రకాల ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్‌ఛార్జీలు పెంచిన సీఎం కేసీఆర్‌కి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి సలీం



ఊట్కూర్ : మణిపూర్‌లో మహిళలు, ప్రజలపై హింసకు కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి సలీం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు ఆజాద్ చంద్రశేఖర్ జయంతిని పీ వై ఎల్, పీడీఎస్‌యూ,సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు, కార్యకర్తలు సంత బజారులో చంద్రశేఖర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి సలీమ్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, పీడీఎస్‌యూ నాయకులు రవి, రాజు, శంకర్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, బాలకిషన్ గౌడ్ , మహేందర్ గౌడ్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు,దేశంకోసం ప్రాణత్యాగాన్ని చేసిన ఆజాద్ చంద్రశేఖర్ జీవితం నేటి యువతీ యువకులకు ఆదర్శం అన్నారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువతరం పోరాటాన్ని నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన పాలకులు దేశంలో ప్రాంతీయ కుల, మత ,జాతి విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలో దేశ సార్వభౌమాధికారానికి , గణతంత్ర రాజ్యానికి భంగం కలిగించే విధంగా ఉన్మాద మహిళల ప్రాణ,మాన వికృత చర్యలతో హింసలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మాన, ప్రాణాలను కాపాడలేక పోతుందన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు మణిపూర్ బుచ్చరేలను ఖండించాలన్నారు. ప్రజలకు సంఘీభావం తెలుపాలని అన్నారు. మణిపూర్ లో పెట్రేగిపోతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య , నరసింహ , రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పార్లమెంటు పరిధిలో .. ముదిరాజ్‌లకు స్థానం కల్పించాలి

- ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు



నారాయణపేటటౌన్ : ప్రతి పార్లమెంటు పరిధిలో ముదిరాజ్‌లకు స్థానం కల్పించాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు అయినను ముదిరాజులకు రాజకీయ ప్రాతి నిధ్యం లేకపోవడం బాధాకరం అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ పార్టీ అధికారంలో వచ్చినా కూడా ముదిరాజులకు స్థానిక సంస్థలలో, అసెంబ్లీ స్థానాలలో, నామినేటెడ్ పోస్టులలో కూడా ఎలాంటి అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అధిక జనాభా కలిగిన ముదిరాజులకు రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లేకపోవడం ముదిరాజులను బాధ కలిగిస్తుందని, ఇకపై ముదిరాజుల హక్కులకై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలకు ముదిరాజ్ మహాసభ నుంచి తెలియజేయడం తెలంగాణలోని ప్రతి పార్లమెంటు పరిధిలో ముదిరాజులకు ఒక స్థానం కల్పించాలని, మాకు మద్దతు తెలిపిన పార్టీలకు ముదిరాజ్ సామాజిక వర్గం మద్దతు తెలుపుతున్నదని అన్నారు.రాబోవు ఎన్నికలలో ముది రాజులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బీ. వెంకటయ్య, అప్పిరెడ్డిపల్లి రాము, ఓం ప్రకాష్ ముదిరాజ్, నియోజకవర్గ జర్నలిస్టు అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ గోవింద గెరి లక్ష్మీకాంత్ కాకర్ల భీమయ్య ప్రధాన కార్యదర్శి మల్లేష్ సంజువ్ ప్రకాష్ పాండు చిన్నమొల్ల వెంకట రాములు పోషల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితా చేర్చే వరకు పోరాడాలి

గట్టు : వాల్మీకులను ఎస్టీ జాబితా చేర్చే వరకు పోరాడాలని గట్టు మండల సర్పంచ్ సంఘాల అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం మండలం బోయలగూడెం గ్రామంలో వాల్మీకి గ్రామ నూతన కమిటీ ఎన్నిక ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ. కొటేష్, వైన్డింగ్ రాములు, మధుసూదన్ బాబు, గద్వాల్ రామాం జనేయులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామంలో వాల్మీకి సోదరులు ఐక్యంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తిమ్మప్ప, ఇందువాసి మేకల తిమ్మప్ప, వేణు, వాల్మీకి గట్టు మండలం అధ్యక్షుడు.రామ్, నాగ శంకర్,కొళాయి భాస్కర్, రాయపురం వీరేష్, దేవదాసు నాయుడు, బోయలగుడెం మేకల రామాం జనేయులు, గురుపద్ నాయుడు,షణ్ముఖ నాయుడు, అంతపల్లీ అంజి, ఇందు వాసి తిమ్మప్ప, గట్టు మండల వాల్మీకి ప్రధాన కార్యదర్శి వాల్మీకి న నాగరాజు గ్రామ వాల్మీకి నాయకులు సోదరులు తదితరులు పాల్గొన్నారు.



జూరాలకు చేరుతున్న వరద

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి ఆదివారం జూరాల ప్రాజెక్టుకు స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతుందని పీజేపీ అధికారుల తెలిపారు. వర్షాలు కురుస్తుండడంతో కృష్ణ నదికి స్వల్పంగా వరద పెరిగింది. ఆదివారం సాయంత్రం పూర్తిస్థాయి నీటిమట్టం 318. 516 మీటర్లు 7. 517 టీఎంసీల నీరు నిలు వ ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎగువ ప్రాంతం నుంచి 34 వేల క్యూసె క్కుల నీరు వచ్చి చేరుతుంది. అద్దే సందర్భంలో నెట్టెంపాడు 1500, భీమాకు 1300 ఎడమ కాలువకు 820 పానెల్ కాలువకు 850 బీమ్లా లిఫ్టు 750 పవర్ హౌస 34 వేల క్యూసెక్కుల నీరు జూరాల నుంచి శ్రీశైలం జలాశయంకి విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఆగస్టు 4న చలో హైదరాబాద్

- జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప



ఊట్కూర్ : భవన నిర్మాణ ఇతరనిర్మాణ రంగ కార్మికుల కార్మిక, సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 4 నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప అన్నారు. ఆదివారం మండలంలో అమీన్పూర్, ఓబులాపూర్, పగిడిమర్రి, వల్లంపల్లి గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు గ్రూప్ మీటింగులు, సభలు ,సమావేశాల ద్వారా విస్తృతంగా కరపత్రాలు పం చుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్మిక సభలో వై. చెన్నప్ప మాట్లాడుతూ కార్మిక సమస్యల పరి ష్కారం కోరుతూ దశాబ్దికాలంగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డు లేబర్ కార్యాల యం ముందు అనేక దఫా దఫాలుగా ఆందోళన చేసి విజ్ఞప్తులు చేస్తూ వచ్చా మని, వినతి పత్రాలు సమర్పించిన కనీసం కార్మిక సమస్యలపై చర్చించడం లేదని ఆరోపించారు. ఏనాడో నిర్ణయించిన సంక్షేమ పథకాలను కొనసా గిస్తున్నారు తప్పా వచ్చే మార్పుల కనుగుణంగా దినసరి ధరల పెరుగుదల అనుగుణంగా వేతన చట్టం సంక్షేమ పథకాలు పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనాలోచిత చర్యల వల్ల కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. కార్మికుడు 60 సంవత్సరాలు నిండి ఉంటే కార్డు పొందిన టువంటి కార్మికుడు చనిపోయిన ఎలాంటి సంక్షేమ పథకం వర్తించదని, ఇట్టి నిబంధనను ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికుడికి రూ. 6వేల పింఛన్ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ బోర్డు ప్రవేశపెట్టిన హెల్త్ ప్యాకేజీ వైద్య పరీక్షలు చేస్తున్నారు కానీ వైద్యం ఎక్కడ చేసుకోవాలో ఎలా చేసుకోవాలో చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వైద్యానికి బోర్డు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ రేషన్ కార్డు ఇవ్వలేదని, దరఖాస్తులు చేసినప్పటికీ పెండింగ్లో ఉండగా లేబర్ అధికారులు రేషన్‌కార్డు, లేబర్‌కార్డు పొందేందుకు లింకు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. నిబంధనలను సరళతరం చేయాలని డిమాండ్ చేశారు. మరొకవైపు ఈశ్రమ ఇతర నిబంధనలు పెట్టి కార్మికులను సంక్షేమ పథకాలకు దూరం చేసే ఒక కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లను ఇస్తానని వాగ్దానం చేసి నాలుగు సంవత్సరాలు గడిచిన నేటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఇచ్చే ప్రసూతి, ప్రమాదవశాత్తు, సహజ మరణాల సంక్షేమ పథకాలను పెంచాలన్నారు. ఇతర రంగాల కార్మికులతో ఐక్య నిర్మాణంగా మహా కార్మిక గర్జనను చేయుటకు ఐఎఫ్‌టీయూ పిలుపునిచ్చిందన్నారు.భవన నిర్మాణ కార్మికులు తమ డిమాండ్లు సాధించుకునేందుకు చలో హైదరాబాద్ ఆగస్టు 4న వేలాదిగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఫ్టు నాయకుడు కృష్ణయ్య వల్లం పల్లి హను మంతు, పగిడిమారి భీమ్రావు, అమీన్పూర్ మైబు, ఒబ్లపూర్, హను మంతు కిష్టయ్య మల్లేపల్లి కిష్టయ్య, నాగమ్మ, వెంకటమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 19వేలు చెల్లించాలి

- మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ



మరికల్ : మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మరికల్ మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ డిమాండ్ చేశారు . ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం మరికల్ మండల మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఫాతిమా బేగం, ఉపాధ్యక్షులుగా అనిత, సత్యమ్మ , సహాయకార్యదర్శులుగా , రాజేశ్వరి, కోశాధికారిగా వెంకటేష్‌లతోపాటు, 22 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకు న్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు.



పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్ధన్ రెడ్డి

ఊట్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ రెండో పీఆర్సీ కమిటీని నియమించి మొదటి పీఆర్సీలో జరిగిన అన్యాయాన్ని పునరావృతం కాకుండా వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్దన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో జరిగిన పీఆర్‌టీయూ టీఎస్ 2023-24 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15లోగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రారంభమైన సీ పీఎస్ ఉద్యమానికి పీఆర్టీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సీపీఎస్ రద్దు కోసం రాష్ట్ర నాయకత్వం పూర్తిస్థాయిలో కార్యాచరణ చేస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ ,సరెండర్ , మెడికల్ , జీపీఎఫ్, పీఆర్సీ బిల్లులు ఈ నెల 30లోగా చెల్లించాలని , లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం ధర్నా ద్వారా నిరసన తెలియజేస్తామని ప్రభుత్వానికి ధర్నా నోటీస్ అందించారు. మొత్తం బిల్లులు చెల్లించని పక్షంలో ధర్నా కొనసాగుతుందని అన్నారు. పదోన్నతులు,బదిలీలు జరగడం కోసం ఉపాధ్యాయులు అన్ని ఆలోచించి కోర్టు మెట్లు ఎక్కకుండా అందరికీ న్యాయం జరిగేలా సహక రించాలని కోరారు.నారాయణపేట జిల్లాలో నిరంతరం మండల శాఖలు జిల్లా శాఖ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి సేవచేస్తుందని, జిల్లాలోని ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సంఘ సభ్యత్వాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కే . శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సీనియర్ కార్యకర్తలు జగన్నాథ రావు, గురునాథ్, రవి, సత్యపాల్, మహేష్, గోవర్ధన్, శ్రీవిద్య, భ్రమరాంబ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు డబ్బులు జమ చేయాలి



నారాయణపేటటౌన్ : రైతులందరికీ రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో జమజేయా లని భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. రైతులకు రుణమాఫీ చేయాలని, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులలో రైతులకు రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వానకాల సీజన్ కాబట్టి రైతులకు పెట్టుబడి కోసం డబ్బులు అవసరం అని, వెంటనే రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని, రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటప్ప, శాసమోల బాలప్ప, గొడుగులక్ష్మీనారాయణ, బీకేఎస్ నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మిక సమ్మేళనంలో.. సుజేంద్ర శెట్టి

నారాయణపేట టౌన్ : హైదరాబాదులోని గాంధీభవన్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కేకేసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉదిత్ రాజ్ మాజీ ఎంపీ కి హైదరాబాదులోని రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, నారాయణపేట నియోజకవర్గం కాంగ్రె స్ పార్టీ నాయకులు సుజేంద్రశెట్టి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక



గట్టు/ధరూర్ : మండలంలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన ఎంపీటీసీ భారతమ్మ కుమారుడు సుదర్శన్ రెడ్డి బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో గాంధీ భవన్‌లో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఆయనతోపాటు గ్రామంలోని యువకులు, పెద్దలకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మహానంది రెడ్డి, వడ్ల వీరేష్, గాండ్ల రాఘవేంద్ర, మబ్బురాళ్ల శివప్ప, నవీన్ కుమార్ రెడ్డి, గాండ్ల నాగరాజు, తెలుగు గోవిందు, అర్జునప్ప, ఎల్లప్ప, ఆంజనేయులు, మహిబు, మల్లికార్జున్, బషీర్, తెలుగు నర్సింహులు, కురువ నరసింహులు, భీమేష్, కర్రెప్ప, లక్ష్మన్న, మద్దిలేటి, మాల నర్సింహులు, గోపాల్ పాల్గొన్నారు. జోగులమ్మ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రానికి చెందిన గద్వాల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో గాంధీ భవన్ లో రేవంత్ రెడ్డి సమక్షంలో ధరూరు మండలం చెందిన మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలు శ్రీకాంత్‌రెడ్డి , సర్పంచులు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

నర్వ : మండలంలోని రాయికోడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చెన్నయ్య సాగర్, యువ నాయకులు , ఎంపీటీసీ నీరజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాలపై వివరించారు. పింఛన్ నాల్గువేలు ఇవ్వడంతో పాటు రెండు లక్షల ఉద్యోగాలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, రెండు లక్షల రుణమాఫీ, రూ. 500లకూ గ్యాస్ సిలిండర్ తదితర పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు తులసి రాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రఘు, రాయికోడ్ గ్రామ అధ్యక్షులు పీ. రవికుమార్, నర్వ టౌన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు శరణప్ప, శ్రీనివాస్ చారి, వెంకటన్న, రవి, సీనియర్ నాయకులు బోలబండ వెంకటేష్, కొండప్ప, కట్ట రాములు, అయ్యప్పరెడ్డి, రామన్ గౌడ్, నరసింహ, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ ఉపకులాలకు స్థానం కల్పించాలి

- ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి నాయకులు



మరికల్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ ఉపకులాలకు 6స్థానాలు కల్పించాలని ఎస్సీ ఉప కులాల సంఘం నాయకులు కోరారు. ఆదివారం మరికల్ మండల కేంద్రంలో ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు మరికల్ మండలకేంద్రంలో నారాయణపేట రోడ్డు సమీపంలోని బీరప్ప దేవాలయం ఆవరణలో 57 ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దాసరి నారాకొండయ్య, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉప కులాలకు 6 స్థానాలు కేటాయించాలని, దళిత బంధు పథకంలో ఎస్సీ ఉపకులాలకు 40శాతం కేటాయించాలన్నారు. కుల ధ్రువపత్రాలు తాహసీల్దార్ ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో 22 లక్షల జనాభా కలిగి దళితులలో 34 శాతం ఉన్న 57 ఉపకులాలు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకూ రాజకీయ అధికారం పొందలేదని, చట్ట సభలో తమ గొంతు వినిపించే నాయకుడు లేరన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలలో ఎస్సీ ఉప కులాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విద్య లేకుండా పశుపోషణ వృత్తిలో జీవిస్తున్న మాదాసి కురువ / మాదారి కురువ కులస్తులకు జాతీయ ఎస్సీ కమిషన్ సిఫారసుల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం మెమో నెంబరు1268 ను అమలు చేసే గతంలో కురువ (బీసీ) కుల ధ్రువపత్రాలు ఇచ్చిన వారందరికీ ఎస్సీ మాదాసి కురువ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల ఇండ్ల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మాదాసి కురువ సంఘం నాయకులు బండారి మల్లేష్, మాదాసి కురువ రాచాల భీమరాజు, లంబడి తిరుపతయ్య , లంబడి రాములు, కే శ్రీనివాసులు, అశోక్ కుమార్, కృష్ణ చైతన్య, పెద్ద చింతకుంట నారాయణపేట మార్కెట్ డైరెక్టర్ కురువ మల్లేష్, మాధవరం కాటప్ప, తీలేరు కొండన్న,బుడగ జంగం సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, బ్యాగరి సంఘం అధ్యక్షులు రవి, మాల దాసరి అధ్యక్షులు రాములు, బైండ్ల సంగం అధ్యక్షులు శివకుమార్, దొమ్మర సంగం అధ్యక్షులు రాములు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



మల్దకల్ : పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ కోరారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విత్తన పత్తి రైతులతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్దకల్ మండలంలోని బిజ్జారం, అమరవాయి, మేకల సోంపల్లె, నెతోని ప ల్లె, మద్దెలబండ గ్రామాలలో విత్తన పత్తి రైతుల పొలాలను పరిశీ లించారు. ఏళ్లుగా విత్తన పత్తి సాగుచేస్తున్న అప్పుల పాలవుతున్నామని ఈ సందర్భంగా రైతులు జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజి త్ కుమార్‌కు వివరించారు. నష్టం వస్తున్నట్లయితే విత్తన పత్తిని ఎందుకు సాగు చేస్తున్నారని ప్రశ్నించగా అప్పులు కట్టడానికి విత్తన పత్తిని సాగు చేస్తున్నామని పేర్కొన్నారు. ఒకవేళ సాగు చేయకపోతే ఆర్గనైజర్లు అప్పులు కట్టాలని తమ ఇండ్ల వస్తున్నారని అన్నారు. నేతోనిపల్లె లో ఒక రైతు ఆర్గనైజర్ల అప్పుల కిందికి ఒక ఎకరా భూమిని అమ్ముకు న్నాడని, ఇంకా ఆరు లక్షల అప్పు ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దెలబండలో ఉరుకుంద అనే రైతు అప్పు కింద పొలం రాసివ్వాలని గత రెండు రోజుల నుంచి తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఒకవైపు ఆర్గనైజర్ల దోపిడీతో, నష్టాల ఊబీలో కూరుకుపోయి, అప్పుల పాలై ఉన్న పొలాలను కూడా ఆర్గనైజర్లు గుంజుకుంటున్నారని అన్నారు. మరోవైపు ఎర్ర తెగులుతో రైతులు నష్టపోతున్నా కంపెనీలు, ఆర్గనైజర్లు స్పంది చడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు కార్యదర్శి లవన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయ కులు తిమ్మప్ప, ప్రేమ్ రాజ్, గోపాల్, లక్ష్మన్న,అడవి ఆంజనేయులు,బలరాం నాయుడు,జగదీశ్, అశన్న,నాగర్ దొడ్డి కృష్ణ, వెంకట్ రాములు, గోపాల్, అడవిరాముల చెరువు కృష్ణ,గుండన్న,తిరుపతన్న ఎల్కూరు బీసన్న, ఆశన్న,నేతన్న,నరసింహ గోవిందు భూపతి నాయుడు, యల్లేశ్, వీరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న.. జీపీ కార్మికుల సమ్మె

గట్టు : తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని గ్రామ పంచాయతీలు కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం కొనసాగించారు. ఈ సందర్భంగా కార్మికులు మా ట్లాడుతూ గత 20రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేస్తున్న ప్రభు త్వం పట్టించు కోకపోవడం విడ్డూ రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలం గాణలోని రాష్ట్రం లోని ప్రతి మండల పరిషత్ కార్యా లయం వద్ద పంచాయతీ కార్మికులు ధర్నాకు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులకు కనీస వేతనం జీవో నెంబర్ 60 ప్రకారం రూ.19,500లు, ప్రమాద, ఆరోగ్య బీ మా సౌకర్యాలు కల్పిం చాలని డి మా ండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయా లన్నారు. ప్రమాదంలో మరణిం చిన కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు.